నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం 25, మార్చి 2024 పేజీలు - 8


## ప్రజలకు హోళీ శుభాకాంక్షలు తెలిపిన గుత్తా సుఖేందర్ రెడ్డి



*నల్గొండ జిల్లా బ్యూరో*

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హోళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పచ్చని చిగురులతో కొత్తదనం సంతరించుకుని, వినూత్నంగా పునఃప్రారంభమయ్యే పకృతి కాలచక్రానికి హోళీ పండుగ స్వాగతం పలుకుతుందని ఆయన అన్నారు. హోళీ పండుగ నేపథ్యంలో పల్లెలన్నీ వెన్నల నవరాత్రుల్లో సాగే చిన్రాలు జాజిరి ఆటా పాటలతో, కోలాటాల చప్పుల్లతో ఉత్తేజం వెల్లివిరుస్తుందని ఆయన చెప్పారు. ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్దమైన రంగులతో హోళీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

# ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

## డిఎస్పీ కె. శివరాం రెడ్డి

*నల్గొండ జిల్లా బ్యూరో*

అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడనే నెపంతో తాళీ కట్టిన భర్తను ప్రియుడు, కిరాయి హంతకులతో కలిసి ఈ నెల 17వ తేదిన హత్యచేశారని, నల్గొండ డిఎస్పీ కె. శివరాం రెడ్డి వెల్లడించారు. ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. కట్టంగూరు కల్మెరకు చెందిన వనం నవ్య, భర్త ఈశ్వర్‌ను అదే మండలం అంబటివాగుకు చెందిన ప్రియుడు కానుగు సతీష్‌తో కలిసి భర్త అడ్డుతొలగించుకోవాలని హత్యకు కుట్ర పన్నినట్లు తెలిపారు. హత్యకు నవ్య ప్రియుడు సతోష్‌తో 2 లక్షలకు హత్యకు ఒప్పందం కుదుర్చుకున్నది. మెడపై ఉన్న 2 తులాల బంగారం విక్రయించి డబ్బులు సతీష్ ఇచ్చి హత్యకు ప్రణాళిక రూపొందించారు. 2017 సంవత్సరంలో నవ్యకు మృతుడు వనం ఈశ్వర్ టేకుమట్ల గ్రామానికి చెందిన దాసరి యల్లయ్య కూతురితో కులపెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వీరికి 4 సంవత్సరాల కూతురు, 2 సంవత్సరాలు కుమారుడు ఉన్నట్లు తెలిపారు. ఈ క్రమంలో నవ్య ఇంటి పక్కన ఉన్న వైన్స్‌లో పనిచేస్తున్న సతీష్‌తో నవ్యకు పరిచయం ఏర్పడి ప్రేమగా మారడంతో వారి అక్రమ సంబంధానికి దారి తీసింది. వీరి ఇరువురి మధ్యన ఉన్న అక్రమ సంబంధం గురించి నవ్య భర్త అయిన వనం ఈశ్వర్‌కు తెలిసింది. ఈ అక్రమ సంబంధం మనసులో పెట్టుకొని భార్యభర్తల మధ్య తరుచూ గొడవ జరిగేది. ఈ అక్రమ సంబందం కొనసాగాలంటే భర్త ఈశ్వర్‌ను అడ్డుతొలగించాలని హత్యకు కుట్రపన్నినట్లు డిఎస్పీ తెలిపారు. ఈశ్వర్‌ను హత్య చేసేందుకు సతీష్ కిరాయి హంతకులను మాట్లాడి మృతున్ని నమ్మించి నల్లగొండకు రమ్మని నక్క వీరస్వామితో ఫోన్‌చేయించారని, అతను కార్ తీసుకొని నల్లగొండకు తీసుకురాగా అక్కడ మరో కిరాయి హంతకులను కారులో తీసుకొని నల్లగొండ నుండి వెళ్తూ దండెపల్లి శివారులో ఈశ్వర్ మెడకు వెనక కూర్చున్న నిందుతులు గొంతుకు పురుకోసను బిగించి ఊపిరిఆడకుండా చేసి హత్య చేశారు. అనంతరం అనిశెట్టిదుప్పలపెల్లిలోని వ్యవసాయ బావిలో పడవేసినట్లు తెలిపారు. హత్య చేసిన వారిలో ఎ-1గా కట్టంగూర్ మండలం అంబటివాగుకు చెందిన కానుగు సతీష్, ఎ-2గా కట్టంగూర్ మండలం కల్మెరకు చెందిన వనం నవ్య, ఎ-3గా గరిడేపల్లి మండలం ఎర్రకుంట గ్రామానికి చెందిన నక్కవీరస్వామి, ఎ-4గా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెంకు చెందిన ధనావత్ హనుమా నాయక్, ఎ-5గా త్రిపురారం మండలం బడాయితండకు చెందిన ధనావత్ సాయిలను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపినట్లు డిఎస్పీ తెలిపారు. కేసును చేదించిన వారిలో సిఐ శ్రీనివాస్ రెడ్డి, తిప్పర్తి ఎస్సై రాజు, సిబ్బంది సురేష్, రాజీవ్, ముజీబ్, ఖలీల్‌లను డీఎస్పీ అభినందించారు.

# విద్య వ్యవస్థ పై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

## ఎమ్మెల్సీ నర్సిరెడ్డి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు అధ్యక్షతన యుటిఎఫ్ వ్యవస్థాపకులు అమరజీవి అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభ సందర్భంగా ఉపాధ్యాయ ఉద్యమం - నేటి సవాళు అనే అంశంపై నిర్వహించిన సదస్సులో శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రధాన వ్యక్తగా హాజరైనారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ 10 సంవత్సరాల కాలంలో పాఠశాల విద్య పూర్తిగా నిర్లక్ష్యానికి గురికాబడిందని, పాఠశాల విద్యలో ప్రమాణాలు తగ్గిపోయాయని ఆరోపించారు. నూతన ప్రభుత్వం విద్యాశాఖ పై దృష్టి కేంద్రీకరించి, మెరుగైన విద్య కొరకు విద్యాశాఖను పునః సమీక్షించాలని కోరారు. అమరజీవి అప్పారి వెంకట స్వామి లాంటి నాయకులు నిస్వార్థమైన సేవలు అందించడం వలనే నేడు ఉపాధ్యాయులు మెరుగైన వసతులు అనుభవిస్తున్నారని తెలిపారు. మరొక వక్త

మిగతా 2లో

# స్వామి అమ్మవార్ల జోడు సేవ


## ప్రధానాలయ క్యూలైన్‌లో భక్తులు





యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహా స్వామి వారి దేవస్థానం వేకువ జామున మొదలైన కైంకర్యాలు రాత్రి శయనోత్సవముతో ముగిసాయి. ఆదివారం సెలవు రోజు కావడంతో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. వరస సెలవు రావడంతో యాదాద్రి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగిందని చెప్పవచ్చు. ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 3 గంటలు, ప్రత్యేక దర్శనానికి దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాదవిక్రయశాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద విష్ణుపుష్కరణి, కారు పార్కింగ్, బస్టాండ్‌లో భక్తుల సందడి నెలకొంది. ఆదివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 55,38,896.

# ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి రైతులను పరామర్శించిన ఫకీర్ రాజేందర్ రెడ్డి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వివిధ గ్రామాలలో నీటి ఎద్దడితో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి రైతులను, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డిపరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ధైర్యం కల్పిస్తూ పంటలకి నష్టపరిహారంగా ఎకరానికి 30వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని, తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో పసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని, ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గుండాల అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఇప్ప పాండు, బద్దుల కుమార్, రమేష్ సంజీవరెడ్డి, అశోక్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్, దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి తెల్సూరి రాములు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల జంగయ్య గౌడ్, బిజెపి జిల్లా కార్యదర్శులు తాటిపాముల శివకృష్ణ గౌడ్, కొప్పుల యాదిరెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు వనం అంజయ్య, దావనూరు వెంకటేశం, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ, మిర్యాల రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు తాటిపాముల లింగస్వామి, గుంటోజు కృష్ణమాచారి, బోనగిరి వెంకటేష్, మధ్యపురి ఐలయ్య, ఖమ్మంపాటి శివరంజన్, కార్యదర్శులు ఏనూతుల సురేష్, బాత్కనరేష్, బెజ్జంకి శివకుమార్, రావుల నరేష్, బట్టే రమేష్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి అక్కినేపల్లి సైదులు, యువ మోర్చా మండల అధ్యక్షులు జంగిలి కోటిలింగం, కోశాధికారులు గంగాదేవి గణేష్, రాపర్తి గణేష్, వెంకటేశం, రైతులు పాల్గొన్నారు.

# హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్



మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ ః మిర్యాలగూడ నియోజక వర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సంతోషంగా సాగాలనే సందేశాన్ని హోలీ రంగుల పండుగ ఇస్తుందని, ప్రకృతి మెచ్చే రంగులతో హోలీని ఆనందోత్సవాలతో జరుపుకోని నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్ధిస్తున్నారు. ఊరిలో ఒకరి మీద ఒకర చల్లుకునేది రంగులు కాదు అనురాగం, ఆప్యాయతలు కలిపిన పన్నీటి రంగుల జల్లులు అని తెలుపుతూ శ్రేయోభిలాషులందరికీ మరొక్కసారి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# బీజేవైఎం జిల్లా ఉపాధ్యాక్షుడిగా సోమశంకర్



చండూర్, మేజర్‌న్యూస్ ః పట్టణ కేంద్రానికి చెందిన సోమశంకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు వంగూరీ, రాఖి, ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో బీజేవైఎం బలోపేతానికి సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుకిడి వంగూరి రాఖి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్,కి మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజ నేయులు, బిజెపి జిల్లా నాయకులు కోమటి వీరేశంకి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు భూతరాజు శ్రీహరికి, రైతు సేవ సహకార సంఘం బోడ ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

## నల్లమధు యాదవ్

## నల్లగొండ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు



చండూర్, మేజర్‌న్యూస్ ః చండూర్ మున్సిపాలిటీలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నల్ల మధు యాదవ్ మాట్లాడుతూ బీసీలు జనాభా ప్రకారం 60 శాతం బీసీలు దేంట్లో తక్కువ కాదు, బీసీలు అన్ని రంగాల్లో ముందున్నప్పటికీ కూడా రాజకీయ పార్టీలు గుర్తించి బీసీలకు రాజకీయ పార్టీలు రాజకీయ అవకాశాన్ని కల్పించక పోవడం సిగ్గుచేటు అంటూనే ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు పునరాలోచన చేసి బీసీలకు జనాభా థామాషా ప్రకారం పార్లమెంట్ స్థానాలలో సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని యెడల బీసీల సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. ఉత్పత్తి కులాలమైనందుకా, సేవా కులాల మైనందుకా మిమ్ములను గద్దె ఎక్కించినందుకా బారాబర్ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీల సత్తా ఏందో నిరూపించడం ఖాయమని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ అత్యధిక సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# విద్య వ్యవస్థ పై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నూతన విద్యా విధాన పత్రం విద్యను కాషాయీకరించే విధంగా ఉందని తెలిపారు. కవి ఎగ్బాల్, రోమిల్లా థాపర్‌ల రచనలను, భగత్ సింగ్ లాంటి వీరుల చరిత్రను పాఠ పుస్తకాల నుండి తొలగిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో ఎన్రోల్మెంట్ పరిస్థితిపై వర్క్ షాప్ నిర్వహించారు. రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి తీసుకోవాల్సిన కర్తవ్యాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు ఎం.రాజశేఖర్ రెడ్డి, జి.నాగమణి, టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర మైనారిటీ గురుకులాల అధ్యక్షులు జి.రాంబాబు, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశం, ఉపాధ్యక్షులు శ్రీనివాస చారి, అరుణ, కోశాధికారి శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ అరుణ, జిల్లా కార్యదర్శులు రామలింగయ్య, శ్రీనివాస్ రెడ్డి, జి.నర్సింహ, రాజు, విజయలక్ష్మి, మధుసూదన్ రెడ్డి, రమాదేవి, నలపరాజు వెంకన్న, కృష్ణా రెడ్డి, యాదగిరి, చిన వెంకన్న, టిఎస్‌యుటిఎఫ్ సీనియర్ నాయకులు సరళ, గోవర్ధన్, జిల్లా పౌర స్పందన వేదిక అధ్యక్షులు అంజిరెడ్డి, తాప్రా అధ్యక్షులు శ్యాం కుమార్, మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ పాఠశాల శాఖల బాధ్యులు, వివిధ మండలాల బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాడూరి చంద్రయ మృతదేహనికి నివాళ్ళులు అర్పించిన పలువురు



భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త,శ్రీ చైతన్య హై స్కూల్ కరస్పాండెంట్ తాడూరి చంద్రయ్య మరణించడంతో వారి మృత దేహన్ని యాదాద్రిభువనగిరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి సందర్శించి,ఘనంగా నివాళ్ళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని ప్రకటించారు. వీరి వెంట భువనగిరి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆబోతుల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రదాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తాడూరి బిక్షపతి,తాడూరి చంద్రయ్య తదితరులు పాల్గోన్నారు.

**భువనగిరి ః** భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ విద్యవేత్త,శ్రీ చైతన్య హై స్కూల్



కరస్పాండెంట్ తాడూరి చంద్రయ్య మృతి చెందడంతో వారి మృత దేహన్ని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సందర్శించి ఘనంగా నివాళ్ళులు అర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చినారు.వీరి వెంట జడల అమరేందర్ గౌడ్,ఎడ్ల రాజేందర్‌రెడ్డి,కిరణ్ కుమార్ రచ్చ శ్రీనివాస్‌రెడ్డి,అబ్బగాని వెంకట్ గౌడ్,గోపాల్,గాదే శ్రీనివాస్,తదితరులు పాల్గోన్నారు.

# టెట్ అర్హత పరీక్ష ఫీజు తగ్గించాలి

## - వనం రాజు



భువనగిరి, మేజర్‌న్యూస్ ః టెట్ పరీక్ష అర్హత ఫీజును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తగ్గించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా మాటలాడుతు శుక్రవారం రాత్రి టెట్‌కు సంబందించిన నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగినదని తెల్పారు. అందులో విధి విధానాలను వివరించడం జరిగినదని, కాని ఫీజును మాత్రం అమాంతం పెంచడం జరిగినదని తెల్పారు.ఎన్నికల హమీలో భాగంగా కాంగ్రేస్ ప్రభుత్వం పరీక్ష ఫీజులను పెంచం అని చెప్పి నేడు టెట్ ఫీజును పెంచడం సరైన పద్ధతి కాదని అన్నారు.2011 నుండి 2017 వరకు కేవలం ఫీజు 200మాత్రమే ఉండేదని,2022లో 300గా నిర్ణయించారని,ఒక పేపరు రాసిన రెండు పేపర్లు రాసిన 400కు మించలేదని,కాని ఇప్పుడు 1000కి పెంచారని అన్నారు.అలాగే ఒక పేపరుకు 1000 ఐతే రెండు పేపర్లకు 2000 అవుతుందని తెల్పారు.పోటీ పరీక్షలకు ఫీజు పెంచము అని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత ఫీజులు పెంచడం సరైన పద్ధతి కాదని అన్నారు.కావున పేంచిన ఫీజును వెంటనే తగ్గించాలని డిమాండ్ చేసారు.

# బిజెపి పట్టణ శాఖ ఆద్వర్యంలో వినాయక చౌరస్ధాలో హోలీ వేడుకలు

## - చందా మహేందర్ గుప్తా



భువనగిరి మేజర్‌న్యూస్ఃభోలీ సంబరాలను పురష్కరించుకుని సోమవారం భువనగిరి బిజెపి పట్టణ శాఖ ఆద్వర్యంలో వినాయక చౌరస్తాలో ఉదయం 9గంటలకు నిర్వహించబడునని చందా మహేందర్ గుప్తా తెల్పారు.ఈ కార్యక్రమమునకు పార్టీ నాయకులు,కార్యకర్తలు,మిత్రులు పాల్గోనాలని కోరారు.

# ఉచిత ఇసుక పధకంను హర్షించిన అఖిల క్రైస్తవ పరిరక్షణ సేవా సమితి



భువనగిరి మేజర్‌న్యూస్ఃఇటివల తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పేదలను దృష్టిలో ఉంచుకుని ఉచిత పాలసీని తీసుకురావడం హర్షీంచతగ్గ నిర్ణయం అని అఖిల క్రైస్తవ పరిరక్షణ సేవా సమితి కన్వీనర్ ఒగ్గు.క్రిస్టోఫర్ అన్నారు. ఈ సందర్భంగా మాటలాడు తు కేవలం కాంగ్రేస్ పాలనలోనే పేదలు సంతోషంగా జీవిస్తారని అన్నారు. ఇసుక పాలసీని తీసుకురా వడంతో గ్రామాలలోని పేదలు గృహ నిర్మాణ వ్యయంలో 20శాతం తగ్గుతుందని తెల్పారు.పేదలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రేస్ పార్టీకి రుణపడి ఉంటారని తెల్పారు.

# విజేతలకు బహుమతుల ప్రదానం





కోదాడ, మేజర్ న్యూస్ : తేజ టాలెంట్ స్కూల్‌లో 2023.24లో పలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఎం ఎస్ విద్యా సంస్థల సీఈఓ ఎస్ ఎస్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తేజ స్కూల్ డైరెక్టర్లు సోమిరెడ్డి, జానకిరామయ్య, ప్రిన్సిపాల్ అప్పారావు, అధ్యాపకతులు ఝాన్సీ, నవ్య, రాంబాబు, గోపి, సోమ్లా నాయక్, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి ఎస్ ఎస్ రావును ఘనంగా సన్మానించారు.

# దళిత మహిళ దారుణ హత్య

## నిందుతులను శిక్షించాలని కెవిపిఎస్ డిమాండ్

నల్గొండ మేజర్ న్యూస్ః నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం ఔరవాణి గ్రామంలో ముప్పిడి పిచ్చమ్మ అనే దళిత మహిళను హత్యచేసిన నిందుతులను చట్టపరంగా శిక్షించాలని కెవిపిఎస్ డిమాండ్ చేసింది. దళిత మహిళా ముప్పిడి పిచ్చమ్మ గత 4 రోజుల క్రితం అదృశ్యమై ఆదివారం అదే గ్రామంలోని పాతబావిలో శవమై తేలింది. ఈ సంఘటన పై సమగ్రమైన విచారణ జరిపి దోషులపై హత్యానేరం కింద కేసు నమోదు చేయడంతోపాటు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జునా డిమాండ్ చేశారు.

# ఘనంగా మట్టల ఆదివారం పండుగ

## బాప్టిస్ట్ చర్చి పాస్టర్ వి.ఏసయ్య








కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : నయా నగర్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ వి ఏసయ్య ఆధ్వర్యంలో మట్టల ఆదివారం పండుగ ఘనంగా నిర్వహించారు. భగవాన్ ఏసు ఎరుషలేం పట్టణంలో ఖర్జూరం మట్టలతో తన శిష్యులతో కలిసి వీధుల్లో తిరుగుతూ సువార్త ప్రకటించారు. మరలా ఆ సంఘటనను గుర్తుచేస్తూ మట్టల ఆదివారం పండుగ నిర్వహించుకుంటున్నట్లు వివరించారు. కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సువార్త బైబిల్‌లోని మత్తై, మార్క్, లూకా, యోహాన్ సువార్తలను చదివి భగవాన్ ఏసు చెప్పిన జ్ఞానాన్ని అర్థం చేసుకోవాలని కోరారు.

**చివ్వెంల :** జిల్లా కేంద్రంలోని 4వ వార్డు, ఖాంసిపేట బేతెస్థ చర్చి నందు బిషప్ దుర్గం



ప్రభాకర్-కరుణశ్రీ ఆధ్వర్యంలో ఘనంగా మట్టల ఆదివారం పండుగను నిర్వహించి 1000 మంది క్రైస్తవ భక్తులతో భారీగా ఊరేగింపు అనంతరం బిషప్ దుర్గం ప్రభాకర్ ఈ పండుగను ఉద్దేశించా మాట్లాడుతూ మట్టల ఆదివారం అనేది క్రిస్టియన్ కదిలే విందు ఇది ఈస్టర్ ముందు ఆదివారం వస్తుందనీ ఈ విందు జెరూసలేంలోకి క్రీస్తు విజయవంతమైన జ్ఞాపకం చేస్తుందని, ఈ సంఘటన నాలుగు సువార్తలలో ప్రతిదానిలో ప్రస్తావించబడిందనీ, ఫామ్ సండే పవిత్ర వారం మొదటి రోజును సూచిస్తుంది. ఫామ్ సండే లేదా అర్థడాక్స్ చర్చిలలో పిలవబడే విధంగా జెరూసలెంలోకి ప్రభువు ప్రవేశం, ప్రార్థనా సంవత్సరంలోని పన్నెండు గొప్ప విందులలో ఒకటి ఫామ్ సండే ముందు రోజు లాజరస్ శనివారం, విశ్వాసులు తరచుగా ఆదివారం ఊరేగింపు కోసం సిద్దం చేయడానికి తాళపత్రాలను శిలువలుగా వేయడం ద్వారా సిద్ధం చేస్తారు. చర్చిలోని ఉరి మరియు వస్త్రాలు పండుగ రంగులోకి మార్చబడుతాయి. సాధారణంగా ఆకుపచ్చ లాజరస్ పునరుత్తానం క్రీస్తు పునరుత్థానం యొక్క పూర్వరూపం అని సూచిస్తుంది. ప్రధాన ప్రవంతి క్రైస్తవ మతం యొక్క అనుచరులకు, ఇది ఈస్టర్ టైడ్ రాకకు ముందు ఉన్న గంభీరమైన లెంట్ సీజన్‌లో చివరి ఆదివారం. ఈ కార్యక్రమంలో బెతెస్థ మినిస్ట్రీస్ డైరెక్టర్ దుర్గం కరుణ శ్రీపాస్టర్ కొమ్ము హోసన్నా, వల్లపట్ల దయానంద్, ఆదిమల్ల బాబు, దైద రవి, దపుకు మల్లయ్య, యడవెల్లి యేసుపాదం, కత్తుల సుధాకర్, మామిడి కిరణ్, అబ్రహం, పేతురు, జానయ్య, ఉపేందర్, బొంత రాజు, దావీదు, వెంకన్న పాల్గొన్నారు.

# ప్రారంభమైన శ్రీ సంతాన వేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

## ఆలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు







కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : తొగర్రాయి గ్రామంలోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం మామిడి తోరణాలతో ఆలయాన్ని అలంకరించారు. వేద పండితుల ఆధ్వర్యంలో 9 కలశాలను ఏర్పాటుచేసి పంచామృతాలు, సుగంద ద్రవ్యాలు, నదీ జలాలతో నింపి ఉత్సవమూర్తులకు అభిషేకం చేశారు. వేద పండితులు రామకృష్ణాచార్యులు, ఆలయ అర్చకులు ముడుంబ విష్ణువర్ధనాచార్య, గ్రామ పురోహితుడు రాకేష్ శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిపారు. ఆలయ చైర్మన్ అమనరాయిని వెంకటేశ్వరరావు, సంధ్య, ఆలయ ధర్మకర్తలు యాదా శ్రీనివాసరావు, జ్యోతి దంపతులు పీటలపై కూర్చొని పూజల్లో పాల్గొన్నారు. నందుల శాస్త్రి, హనుమంతరావు, శ్రీధర్, లక్ష్మి నరసింహారావు, ఏడుకొండలు, సింగరయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

# మురికి కాలువల మురుగు వాసనతో ప్రజలకు తిప్పలు

## చెరుకు శివ గౌడ్

చౌటుప్పల్ మేజర్ న్యూస్ః చౌటుప్పల్ పురపాలక పరిధి 13,14 వార్డులలో మురికి నీరు పోకుండా మట్టి పేరుకుపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకొని మురికి నీరు సాఫీగా పోయేలా చేయాలని చెరుకు శివగౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా వారు తెలియజేస్తూ చౌటుప్పల్ పురపాలక పరిధిలో మురికి కాలువలలో మురుగునీరు నిలువ వల్ల ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని వెంటనే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృాఎతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృాఎతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృాఎతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృాఎష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

సూర్య
25-03-2024 సోమవారం

# క్యూలైన్లో నిల్చున్న భక్తులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న ఈవో

## ఆలయ ఈవో ఏ.భాస్కర్ రావు







యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఈఓ భాస్కర్ రావు చొరవచూపుతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ప్రధానాలయ ముఖమండపంలో క్యూలైన్లలో వెళ్తున్న భక్తులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ప్రసాదాల తయారీ విభాగం, ప్రసాద విక్రయాశాల మొదలగు విభాగాలను స్వయంగా కలియతిరిగి పరిశీలించి ఆలయ అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా, దర్శనం సాఫీగా జరిగేలా చర్యలు తీసుకుంటామని ఈఓ తెలిపారు. పారిశుద్ధ్యం, తాగునీరు, టాయిలెట్ల సమస్య, వేసవిలో కొండపైన చేయవలసిన ఏర్పాట్లపై భక్తులు ఈఓ దృష్టికి తీసుకెళ్లారు. వీరి వెంట డిఇఓ దోర్బల భాస్కర్ శర్మ, ఏ ఈ ఓ రఘు, ప్రసాదాల విక్రయశాల సూపర్డెంట్ అశోక్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనరసయ్య తదితరులు ఉన్నారు.

# బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులుగా వనం అంజయ్య, దావూనూరు వెంకటేశం





రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణానికి చెందిన, వనం అంజయ్య, దావనూరి వెంకటేశంలు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించిన, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, సహకరించిన బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకరికంటి మొగులయ్య, బిజెపి జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ గౌడ్,బిజెపి అధ్యక్షులు పల్లపు దుర్గయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

# సహచర ఉద్యమ నాయకుడు డాక్టరేట్ గ్రహీత అశోక్‌కు ఘనసన్మానం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని బోగారం గ్రామంలో డాక్టరేట్ గ్రహీత నకరికంటి అశోకుని, తెలంగాణ మలిదశ ఉద్యమం నాయకులు తమతో పాటు అంగవైకల్యం సైతం లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమంలో తన వంతు భూమిక పోషించిన మిత్రుడు కి డాక్టరేట్ రావడం ఎంతో సంతోషకరంగా ఉందని, తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య ఎండి ఇమామ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడారు, నాతోటి ఉద్యమ సహచర నాయకులు నన్ను సన్మానించడం నాకు ఎంతో గర్వంగా ఉందని, నకరకంటి అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో గండూరి వెంకటేశ్వర్, మేడి మల్లేశం, మేడి నవీన్ ,మేడి మచ్చగిరి, ఏర్పుల సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన టెట్ ఫీజును తక్షణమే తగ్గించాలి

## బిఆర్ఎస్వీ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : టెట్ ఫీజు పెంచడం సరికాదని పెంచిన ఫీజుని తక్షణమే తగ్గించాలని, నకిరేకల్ నియోజకవర్గ బిఆర్‌యస్‌వీ మాజీ అధ్యక్షులు జెట్టి శివ ప్రసాద్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఫీజు ఒక పేపర్‌కు రూ.200,రెండవ పేపర్ రాస్తే రూ.300 ఫీజు మాత్రమే ఫీజు తీసుకున్నారని, అనే విషయాని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం రూ.1000 రూపాయలు పెంచిందని, జెట్టి శివ ప్రసాద్ అన్నారు.

# కొత్తపల్లి గ్రామంలో ఘనంగా మ్రానికొమ్మల పండుగ



హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గ అనుముల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఘనంగా మ్రానికొమ్మల పండగ ఘనంగా నిర్వహించారు. ఆదివారం విచారణ గురువులు రేవ"ఫాదర్ మర్నేని బాలరాజు కొత్తపల్లి గ్రామంలో దివ్య పూజను హొసన్నా గీతలతో నిర్వహించారు.దివ్య పూజా అనంతరం ఫాదర్ బాలరాజు మాట్లాడుతూ క్రీస్తు మరణం, పురణోద్ధారణం పండగకి సిద్ధపడుతూ అందరము వచ్చినాము. ఈరోజుకు ఐదు వారాలు అయినవి దీనినే శ్రమల ఆదివారం అంటారు. క్రీస్తుని శ్రమలు, పునరుద్ధానం, మోక్షరోహణం అను మూడింటిని కొనియాడుతుంటారు. వీటి ద్వారా మానవులు రక్షింపబడ్డారు దీనినే పార్షిక పండగ అంటారు. గ్రామస్థులు అందరూ కలసి వాయిద్యాలు మధ్య పాటలు పాడుతూ యేసుక్రీస్తునకు జైజైలు పలికారు.

# ఘనంగా చైతన్య గ్రామర్ స్కూల్ వార్షికోత్సవం










భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జిబ్లక్‌పల్లి గ్రామంలోని చైతన్య గ్రామర్ స్కూల్‌లో శనివారం 17వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిథులుగా ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగబోయిన సత్యనారాయణ, ట్రస్మా పోచంపల్లి మండల అధ్యక్షులు వంగూరి పాండు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పంతంగి భాస్కరాచారి మాట్లాడుతూ విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అనంతరము విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయనిలు ప్రియాంక, రుక్మిణి, కళ్యాణి, పద్మ, సుజాత, సరిత, వనిత, మనీష, లావణ్య, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫీజులు తగ్గించకపోతే బీఆర్ఎస్ పార్టీ విద్యార్ధి విభాగం ఆద్వర్యంలో ఆందోళనలు

## – జక్కి నగేష్



భువనగిరి మేజర్‌న్యూస్ః ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం టెట్ నోటిఫికేషన్ విడుదల చేసినది అని,కాని అర్హత ఫీజును 1000లకు పెంచడం చాలా దారుణం అని బీఆర్ఎస్ పార్టీ విద్యార్ధి విభాగం జిల్లా ప్రదాన కార్యదర్శి జక్కి నగేష్ అన్నారు.ఈ సందర్బంగా మాటలాడుతు పెంచిన ఫీజులతో పాటు 33 జిల్లా కేంద్రాలలో పరీక్ష సెంటర్‌లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు.గతంలో ఒక్క పేపరుకు 200లు,2,3 పేపర్లకు 300లు మాత్రమే కలదని కాని నేడు కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 1000 రూ॥లను పెంఇనదని తెల్పారు.రెండు పేపర్లు రాసే 2000లు చెల్లించాలని అన్నారు.అదేవిదంగా 11జిల్లాలలోనే పరీక్ష సెంటర్లను ఏర్పాటు చేయడం వలన దూర ప్రాంత విద్యార్దులకు వ్యయ భారం అవుతుందని తెల్పారు.7లక్షల నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకుని పెంచిన ఫీజును,33జిల్లా కేంద్రాలలో పరీక్షా సెంటర్లనే ఏర్పాటు చేయాలని లేనిచో నిరుద్యోగులతో కలసి పెద్ద ఎత్తున్న ఆందోళన కార్యక్రమములు నిర్వహిస్తామని హెచ్చరించారు.

### భువనగిరి ఎంపీ అభ్యర్థి

# బూర నర్సయ్య గౌడ్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య

### పలు గ్రామాలలో బూతు కమిటీలు ఎన్నిక



మునుగోడు, మేజర్‌న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి అని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య కోరారు. ఆదివారం మండలంలోనీ కల్వలపల్లి, పులిపల్వల, జమస్తాన్‌పల్లి గ్రామాలలో బూతు కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంబళ్ల జానయ్య ప్రతి కార్యకర్త కేంద్రంలో ప్రధాని మోదీ ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ల న్నారు. మళ్ళీ కూడా కేంద్రంలో నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో బిజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్, జిల్లాకార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, మాజీ జడ్పీటీసీ ముంగి చంద్రకళ, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు ముంగి ధనుంజయ,నియోజక వర్గ ప్రచార కార్యదర్శి బండారు యాదయ్య (బొబ్బిలి), సీనియర్ నాయకులు పర్శె అంతి రెడ్డి, కంభంపాటి నర్సింహ, బొల్లుగిరి రమేష్, బిజెపి ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు మొగుదాల లింగుస్వామి, కొత్త శంకర్ భూపాల్, నాతి నర్సింహ, ముంత శ్రీనివాస్, కంబపాటి మారయ్య, బొల్లుగిరి శేఖర్, బొల్లుగిరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ను సన్మానించిన ఏకే ఫౌండేషన్ చైర్మన్





హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా నూతన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ను సన్మానించిన ఎ.కె.ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్. నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ నూతనంగా ఎన్నుకోబడిన చైర్మన్ లిఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డిని, వైస్ చైర్మన్ పిల్లి చంద్రకళ ఆంజనేయులుని సన్మానించి శు భాకాంక్షలు తెలియజేసిన ఎ.కె.ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా ఉప అధ్యక్షులు తుమ్మరగోటి రమేష్, యువత మన్నెం కోటి, రావుల రాము యాదవ్, మేకల శివ యాదవ్, శేఖర్ గౌడ్, రావుల రాంబాబు యాదవ్, మోకారాల అంజి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ వేడుకలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కిష్టాపురం గ్రామంలో ఆదివారం హెూలీ వేడుకలు ఘనంగా చేసుకున్నారు. ఒకరికొకరు రంగులు పూసుకుంటూ ఆనందంతో వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా గ్రామములోని శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవం ముగిసిన మరుసటి రోజు దేశంలోనే మొదటగా హోలీ పండుగ ఘనంగా జరుపుకోవడం చాలా ఉందని గ్రామ యువకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసి కిష్టాపురం భీమనపల్లి సైదులు, నందిపాటి వెంకన్న, వంశి, నరసింహ, కృష్ణ, నరసింహ, సైదులు, శివ, విష్ణు, శ్రీకాంత్, నరేష్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వూరె రాములు మృతి బాధాకరం

### - దొంతం చంద్రశేఖర్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రానికి చెందిన వూరె రాములు (రాష్ట్రపతి) మృతి బాధాకరం అని చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాములు మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేలు (5000) ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు నట్వ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

# వై.యమ్.సి ఆధ్వర్యంలో వేసవి క్రీడలు ప్రారంభం

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : వైఎంసిఏ ఆధ్వర్యంలో గత 12 సంవత్సరాలుగా వేసవి క్రీడా శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎన్జీ కళాశాలలోని బాస్కెట్బాల్ కోర్టు వద్ద కోమటిరెడ్డి ప్రతీక్ స్మారకార్థం క్రీడాకారులకు ప్రోత్సాహంగా టీ షర్టు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వై ఎం సి ఏ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, గత 12 సంవత్సరాలుగా వేసవి క్రీడ శిబిరాలు, చలివేంద్రాలు, దుప్పట్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారని, ఇంకా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కోమటిరెడ్డి ప్రతి ఫౌండేషన్ సీఈవో ఎంపీ గోన రెడ్డి,వైఎంసిఐ జిల్లా అధ్యక్షుడు టీఎస్ విలియమ్స్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు రేఖల భద్రాద్రి, డాక్టర్ పుల్లారావు, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ పొలిటికల్ జనరల్ సెక్రెటరి పసల శౌరయ్య, జునైట్ హస్మి, డాక్టర్ ఏ.ఏ.ఖాన్, వైఎంసిఏ జనరల్ సెక్రెటరీ ఫ్రాన్సిస్, వాకర్ అసోసియేషన్ కార్యదర్శి కట్ట వెంకట్ రెడ్డి, భీమార్జున్ రెడ్డి, దుబ్బ అనిల్ కుమార్ పాల్గొన్నారు.



# శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

### ఉత్సవ మూర్తులను గుట్ట ఎక్కించుట



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం తేదేడు గ్రామములో శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు శనివారము ఉత్సవ మూర్తులను గుట్టపై ఎక్కించుట జరిగింది. 25, 26వ తేదీ స్వామి వారి అభిషేకాలు వ్రతాలు, 27వ తేదీ బుధవారం వార్షిక శాంతి కళ్యాణం, ఉదయము అభిషేకాలు, రాత్రి 8 గంటలకు అన్నదాన కార్యక్రమం,28వ తేదీ గురువారము అభిషేకాలు, రతాలు, గండ దీపములు, పూజలు వనవాసము వెళ్ళుట, చివరి రోజు 29వ తారీకు శుక్రవారం ఉదయం 6 గంటలకు రథోత్సవం(తేరు), 11 గంటలకు హెూలీ రంగుల పండుగ, శ్రీ రామలింగేశ్వర స్వామి గ్రామ ఊరేగింపు ఉంటుందని దేవాలయ అభివృద్ధి కమిటీ మరియు గ్రామ ప్రజలు తెలిపారు. జాతర ఉత్సవాలు గ్రామ ప్రజలు, దాతల సహకారంతో నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ కాగితి జితేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ధరనిపతి రామనారావు, కొరివి యాదగిరి, దాసరి శ్రీనివాస్ యాదవ్, గ్రామ పెద్దలు తెలిపారు.

# నల్గొండ బిఆర్‌యస్ ఎంపి అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బిఆర్ ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు. బిఆర్ఎస్ నలగొండ పార్లమెంట్ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డి ప్రకటించినందున నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్ట మల్లికార్జున్ రెడ్డి, చిట్యాల జెడ్పిటిసి యాదగిరి, నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నల్లగొండ పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు వెంట ఉన్నారు.

# క్యామ మల్లేష్‌ను సన్మానిస్తున్న కౌడె మహేందర్



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ : భువనగిరి లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థిగా క్యామ మల్లేష్‌ను ఆదివారం ప్రకటించడం పై కురుమ సంఘం యాదగిరిగుట్ట అధ్యక్షుడు కౌడె మహేందర్ హర్షం వ్యక్తం చేశారు. అధినేత కేసీఆర్ బీసీకి సముచిత గౌరవం ఇచ్చారన్నారు. నిజాయితీ పరుడైన క్యామ మల్లేష్‌ను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించుకుంటారని మహేందర్ ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా ప్రపంచ పిచ్చుకల దినోత్సవ వేడుకలు

## పక్షుల కోసం గుక్కెడు నీళ్లు - గుప్పెడు గింజలు చాలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జాగృతి అభ్యుదయ సంఘం, ఊ స్కూల్, సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేతల సంయుక్త ఆధ్వర్యంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ గాయత్రినగర్ బ్యాంక్ కాలనీలోని ఊ స్కూల్ ప్రాంగణంలో పిచ్చుక గూళ్లు, వాటి నీటి కొరకు మూకుళ్లు, వీధి జీవుల దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్టెలు, కొన్ని రకాల ఔషద మొక్కలు, పర్యావరణ బట్ట సంచులను 150 మందికి ఉచితంగా పంపిణీ చేశారు. జాగృతి చైర్మన్ భావన శ్రీనివాస్ సభాధ్యతన జరిగిన ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ తూర్పు శివారు కాలనీల ప్రతినిధులు, గాయత్రినగర్‌బ్యాంక్ కాలనీ వాసులతో పాటు పలు ప్రాంతాల పర్యావరణ ప్రేమకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భావన శ్రీనివాస్‌తో పాటు పలువురు వక్తలు మాట్లాడుతూ మనిషి మనుగడ సృష్టిలోని ఇతర జీవులతో పాటు ముడిపడి ఉన్నదని, ప్రత్యేకించి పిచ్చుకలు మన ఆహార పంటలను ఆశించి వచ్చే చీడ పరుగులు, క్రిమి కీటకాదులను తినేసి మనకు పంటలు తిండి గింజలను మిగులిస్తాయన్నారు. మన ఇంటి పరిసరాలలో కిచకిచమంటూ సందడి చేస్తుంటే చూసిన పిల్లలు సంతోషంతో మైమరిచి పోతారని, సెల్ ఫోన్ గేమ్ లు, టీవిలకు అతుక్కుపోకుండా ప్రకృతిలో మమేకం కాగలుగుతారని, వాటి ఆటలు చూసిన పెద్దలు వృత్తి, వ్యాపారాల ద్వారా ఎదురయ్యే మానసిక వత్తిడుల నుండి బయటపడి అనారోగ్యం పాలు కాకుండా ఉంటారని, పక్షి రెట్టలు రేడియేషన్‌ను హరించి వేస్తాయని తెలిపారు. కుక్కలు లాంటి వీధి జీవులకు తగినంత నీరు, తిండి దొరికితే అవి విశ్వాసంతో తోక ఊపుతూ మన ఇంటిని కాపలా కాస్తాయని, అవి అందని కారణంగానే ఆకలి, దప్పికలతో అవేశానికి లోనై కరవడం, వెంటబడటం లాంటివి చేస్తుంటాయని, ఇన్ని రకాలుగా మనిసి అవసరాలకు ఉపయోగపడే మూగ జీవాల పట్ల సానుభూతితో కాకుండా బాధ్యతగా కాపాడుకోవాల్సిన అవసరం మనిషికుందని గుర్తు చేశారు. 15 సంవత్సరాలుగా అలుపెరుగని జాగృతి సేవలను సభకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఊ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత, గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం పూర్వ అధ్యక్షుడు భద్రారెడ్డి, ప్రస్తుత ఆర్గనైజింగ్ సెక్రటరీ కామేష్, ఫేజ్ - 4 అధ్యక్షుడు గౌరిశెట్టి మనోజ్‌కుమార్, మారుతినగర్, వెంకటేశ్వర కాలనీ, పాపిరెడ్డి కాలనీ, బృందావన్ కాలనీల అధ్యక్షులు దుర్గా ప్రసాద్, రాంబాబు, శ్రీశైలం, శశిలతో పాటు కె.ఎల్.ఎన్ రావు, సిహెచ్.వి.ఆర్.కె మూర్తి, జైపాల్‌రెడ్డి, జిఎన్‌బిసి కాలనీ సూర్యకుమారి, రమేష్, ఉపేందర్, మధు, ఉదయ్, ఇసాక్, భిక్షమయ్య, రవీందర్‌గుప్తా, శ్రీరంగనాథ్, యాదా రామలింగేశ్వర్‌రావు, ఓబులేష్ యాదవ్, శ్రీనివాసబాబు, గోపాల్ దాస్ రాము, రాణి కృష్ణకుమారి, మనోహర్, డాక్టర్ భావన, ఆంజనేయులు, నరసింహారావు, శ్రీరాములు, మల్లారెడ్డితో పాటు మహిళలు, పర్యావరణ పరిరక్షకులు పాల్గొన్నారని జాగృతి అభ్యుదయ సంఘం అధ్యక్షుడు భావన శ్రీనివాస్ తెలిపారు.

## ప్రపంచ జీత్ కునెడో ఛాంపియన్ షిప్ 2024లో తెలంగాణ యువకునికి స్వర్ణ పతకం



ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. ఆరవ ఇంటర్‌నేషనల్ మరియు థాయి మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ 2024లో భాగంగా పుకెట్‌లో ఈ నెల 9 నుండి 17వ తేది వరుకు నిర్వహించిన ప్రపంచ జీత్ కునెడో ఛాంపియన్ షిప్‌లో నగరానికి చెందిన రాయిల విశాల్ స్వర్ణ పతకాన్ని సాధించి తెలంగాణకు ప్రత్యేక గుర్తింపును తెచ్చారు. ఈ సందర్భంగా విశాల్ ప్రతిభను గుర్తించిన కిమిటీ సభ్యులు విశాల్ తో పాటు కోచ్ ఇప్ప రవిందర్ ప్రదర్శించిన డేమాన్ట్రేషన్‌ను అభినందిస్తు జీత్ కునెడో ప్రపంచ గ్రాండ్ మాస్టర్ కిమ్ చేతుల మీదుగా రవిందర్‌ను ఘనంగా సత్కరించి తనకు సైతం స్వర్ణ పతకం అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రగడ్డలోని తన కార్యాలయంలో రవిందర్ మాట్లాడుతూ జీత్ కునెడో అన్నది ఓల్డ్ మార్షెల్ ఆర్ట్స్, నేటికీ యువతీ యవకుల్లో మక్కువ ఉండడం నాకు ఎంతో సంతోషాన్ని కల్గిస్తుంది. విశాల్ శ్రద్ధతో శిక్షణ పొంది నేడు స్వర్ణ పథకం సాధించి ఎంతో మంది యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. జీత్ కునేడో కళకు గుర్తింపు తీసుకరావాలన్న తలంపుతో అవంతినగర్‌తోట కమ్యూనిటీ హాల్, రాయల్ ఫంక్షన్ హాల్ అలాగే పలు ప్రవేట్ పాఠశాలలలో యువకులకు, విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాను. తన కళను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం సెల్ఫ్ డిఫెన్స్ మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిలకు మార్షెల్ ఆర్ట్స్‌పై శిక్షణ ఇవ్వాలని నన్ను నియమించడం ఎంతో సంతోషాన్ని కల్గిస్తుందని తెలిపారు. .

## అక్రమంగా లిక్కర్‌ను తరలిస్తున్న నిందితుడిని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అక్రమంగా లిక్కర్‌ను తరలిస్తున్న ఓ నిందితుడిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకుని,అతనివద్దనుంచి సుమారు రెండున్నర లక్షల విలువైన బాటీళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. ఎస్.రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.....బషీర్‌బాగ్‌కు చెందిన పండ్ల వ్యాపారి ఎన్. కిరణ్‌కుమార్(35) వాస్తవానికి పండ్లను అమ్ముతుంటాడు. సునాయాసంగా డబ్బులు సంపాదించేందుకు అక్రమంగా లిక్కర్‌ను హోళి పండుగ రోజున వైన్ షాపులను మూసి వేస్తుండడంతో, ముందు జాగ్రత్తగా అధికంగా లిక్కర్ బాటీళ్ళను ఇంట్లో నిల్వ చేసుకున్న సమాచారం తమ పోలీసులకు అందడంతో,తమ పోలీసులతోపాటు సెంట్రల్ జోన్ పోలీసులుకల్సి శుక్రవారం రాత్రి సైఫాబాద్ పోలీసుల సహకారంతో ఏక్బాల్ మీనార్‌వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా, మారుతి ఓమ్నీ కారులో అక్రమంగా లిక్కర్‌ను తరలిస్తుండగా వాటిని పట్టుకుని సుమారు రెండున్నర లక్షల లిక్కర్ బాటీళ్ళను స్వాధీనం చేసుకుని,విచారణ నిమిత్తం నిందితుడిని సైఫాబాద్ పోలీసులకు అప్పగించినట్లు డి.సి.పి. రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ ఎన్. రామకృష్ణ,ఎస్.ఐ.సిహెచ్. నవీన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నదానం చేసిన ముజీబ్‌హుస్సేనీ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు,అసద్ అన్వర మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎస్.ఎం. హుస్సేనీ ఆధ్వర్యంలో శనివారం రెడ్‌హిల్స్‌లోని ఎం.ఎన్.జె. ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రిలో సుమారు 600 మంది రోగుల సహాయకులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ తన తల్లిదండ్రుల పేరు మీద చేస్తున్న కార్యక్రమాలు చాలా తక్కువఅని, భగవంతుడు తనకు ఇచ్చిన దాంట్లోనే నిరుపేదలకు సహాయం చేయడం తన తల్లిదండ్రుల కోరికఅని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు కె.ఆర్.రాజ్‌కుమార్,కె.శ్రీనివాస్,బి. శంకర్,మహ్మద్ అబ్దుల్ వహీద్, ముస్తఫా షరీఫ్, హబీబ్ ఛావూష్,మహ్మద్ అబ్దుల్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



## నీటి వృధాను అరికడదాం - పొదుపును పాటిద్దాం

### ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుందాం

### వాన నీటిని ఒడిసి పడుదాం




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని చాణిక్యపురి కాలనీలో సీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్.ఎస్.బి సహకారంతో ఐక్యరాజ్య సమితి సుస్తిర అభివృద్ధి లక్ష్యం6 ప్రకారం నీటి సంరక్షణ, వినియోగం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డైరక్టర్ శ్రీధర్‌బాబు హాజరై ప్రతి ఒక్కరు తమ ఇండ్లలో నీటి వృధా జరుగకుండా చూస్తుకాలనీల్లో వాన నీటి సంరక్షణ కోసం ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ మాట్లాడుతూ గత సంవత్సరం తక్కువ వర్షపాతం నమోదు కావడంతో ఈ వేసవిలో నీటి కొరతకు అనుకూలంగా మారిందని, అందుకోసం వాన నీటిని వడిసి పట్టి ప్రతి కాలనీలో ఇంటింటా ఇంకుడు గుంతలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎండిపోయిన బోర్లుకు సమాంతరంగా ఇంజక్షన్ బోర్ వెల్ వేస్తే నీటి మట్టం పెరిగి కొరతను తట్టుకోవచ్చని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన డివిజన్ 10/ బి మేనేజర్ అర్చన మాట్లాడుతూ ఈ వేసవిలో కాలనీలలో నీటి కొరత రాకుండా చూస్తామని ప్రజలు కూడా నీటి పొదుపు పాటించాలని కోరారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హాల్‌లో ఉన్న ఇంకుడు గుంతను తిరిగి పునరుద్దరణ చేయడంతో పాటు ర్యాలీ ద్వారా ఇంటింటికి తిరిగి మొబైల్ ఆప్ ద్వారా ఇంకుడు గుంతల స్థితి గతులను పరిశీలించి సర్వే చేశారు. సీడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నాగ బ్రహ్మచారి ఇంటిం టికి తిరిగి నీటి ఆవశ్యకతను వివరిస్తు నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వా ములు కావాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, సీడ్ ఎన్జీఓ సిబ్బంది శ్రీధర్, లోకేష్ కాలనీ వాసులతో నీటి పొదుపుపై ప్రతిజ్ఞ చేయించారు.

## ఢిల్లీ సి.ఎం. కేజ్రివాల్ అరెస్టుకు నిరసనగా బి.జె.పి. రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించిన ఆప్ నేతలు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఢిల్లీ సి.ఎం. అరవింద్ కేజ్రివాల్‌ను ఈ.డి. అరెస్టు చేయడం ఎంతో దుర్మార్గపు చర్యఅన,ఇది చట్ట విరుద్ధంఅని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డా. దిద్ది సుధాకర్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో నాంపల్లిలోని బి.జె.పి. రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకుంది. పోలీసులు రంగ ప్రవేశంచేసి, ఆప్ కార్యకర్తలను,నేతలను బలవంతంగా అరెస్టుచేశారు. అనంతరం ఆప్ రాష్ట్ర కన్వీనర్ డా.దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ధర్యాప్తు సంస్థలు బి.జె.పి. చేతిలో ప్రతిపక్ష నేతల అణచివేతకు ప్రధాన సాధనాలుగా మారాయని ఆయన విమర్శించారు. సి.ఎం. అరవింద్ కేజ్రివాల్‌ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు, బి.జె.పి. ఆదేశాలతోనే ఢిల్లీ సి.ఎం. కేజ్రివాల్‌ను ఈ.డి. అరెస్టు చేసినందుకుగాను తాము ఆమ్ ఆద్మీ పార్టీ శ్రేణులుకల్సి బి.జె.పి. కార్యాలయాన్ని ముట్టడించి,మోడీ హటావో-దేశ్‌కో బచావో.... అంటూ పెద్ద ఏత్తున ప్ల కార్డులు చేతపట్టి నిరసనను వ్యక్తం చేయడం జరిగిందన్నారు. దేశంలో ప్రతిపక్షం,ప్రజాస్వామ్యం గొంతులను ఆణిచివేయడానికి నిరంకుశ మోడి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ద ఏమర్జెన్సీ పాలనను కొనసాగిస్తుందని ఆయన ఆరోపించారు. తక్షణమే కేజ్రివాల్ అరెస్టును ఈ.డి. ఉపసంహరించుకోవాలని,లేని పక్షంలో దేశ వ్యాప్తంగా పెద్ద ఏత్తున ఆందోళనలు నిర్వహిస్తామని, మోడీ సర్కార్‌ను ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు బుర్రా రాము గౌడ్,డా. అన్సారీ, ఎం.ఏ. మాజీద్, విజయ్ మల్లంగి, హేమ జిల్లోజు, జావీద్, అక్షయ్,మదన్‌లాల్, హైదరటి. రాకేష్ సింగ్,మౌనిక తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ నిరసనను వ్యక్తం చేశారు.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృాఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ – బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృాఎష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృాఎతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృాఎద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం.

# పేదవారు సైతం రాజకీయంలో రాణించడం పెద్ద కష్టమేమి కాదని నిరూపించిన పెంబళ్ల జానయ్య



**- ఆర్ఎస్ఎస్ కార్యకర్త నుండి మండల అధ్యక్షులు స్థాయికి ఎదిగిన పెంబల జానయ్య**

**- నిరుపేద కుటుంబంలో జన్మించిన జానయ్యకు బిజేపీ పార్టీలో తగిన గుర్తింపు**

**- కష్టపడి పనిచేసే వారికి బిజెపి పార్టీలో ఎల్లప్పుడూ గుర్తింపు**

**- పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా**

**- యువకులు సైతం రాజకీయాల్లోకి రావాలి**

**- సూర్యప్రతినిదితో చిట్ చాట్**

మునుగోడు, మేజర్‌న్యూస్ : పేదవారు సైతం రాజకీయంలో రాణించడం పెద్ద కష్టమేమి కాదని నిరూపించారు పెంబళ్ల జానయ్య. మునుగోడు మండలం చోల్లేడు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పెంబల జానయ్య యాదవ్ ఆర్ఎస్ఎస్ కార్యకర్త నుండి మునుగోడు మండల బిజెపి అధ్యక్షుడి స్థాయి వరకు అంచలంచలుగా ఎదిగారు. మునుగోడు బిజెపి మండల అధ్యక్షుల ఎన్నికైన సందర్భంగా ఆదివారం సూర్యప్రతినిధితో చిట్ చాట్‌తో మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికి బిజెపి పార్టీ గుర్తింపునిస్తుందని అన్నారు. అంకితభావం, కష్టపడి పనిచేసే తత్వం, ఉంటే యువకులు, పేదవారు సైతం రాజకీయంలో రాణించడం పెద్ద కష్టమేమి కాదని అన్నారు. ఇటీవల పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, పెద్దల సమక్షంలో మునుగోడు బిజెపి మండల అధ్యక్షులుగా నియామకం పత్రాన్ని అందుకుకోవడం ఆనందంగా ఉంది అన్నారు. చిన్నప్పటి నుండి 10వ తరగతి చదివి రోజుల్లోనే ఆర్ఎస్ఎస్ అంటే అద్వానీ, వాజ్ పేయ్ అంటే చాలా ఇష్టంతోనే బిజెపి పార్టీ పట్ల ఆకర్షితులయ్యాను అని తెలిపారు.వృత్తి రీత్యా లారీ డ్రైవర్‌గా పనిచేసుకుంటూ బిజెపి పార్టీ కోసం గ్రామంలోనీ కొంతమంది స్నేహితుల తోటి 1995 సంవత్సరంలో తన సొంత ఖర్చులతో పార్టీ దిమ్మెను ఏర్పాటు చేశానన్నారు. అప్పటి నుండి బూత్ కార్యకర్తగా, బూత్ అధ్యక్షు లుగా, మండల కార్యవర్గ సభ్యుడుగా, మూడుసార్లు మండల ఉపాధ్యక్షులుగా, శక్తి కేంద్ర ఇన్చార్జిగా, మండల అధ్యక్షులు ఎవరైనా సరే చేదోడు వాదోడుగా ఉంటూ నిఖార్సైన రామభక్తునిగా ఉన్నాను అన్నారు. 2019 సంవత్సరంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేశానని తెలిపారు. నా పనితనాన్ని పార్టీ గుర్తించి పార్టీ పెద్దలు ఇటీవల బిజెపి మండల పార్టీ అధ్యక్షునిగా నియమించడం పట్ల చాలా గర్వపడుతున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని బిజెపి కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపే లక్ష్యంగా నా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. యువకులు రాజకీయా ల్లోకి రావాలని పిలిపునిచ్చారు. నాపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా నియమిం చిన రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి, ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు రాగం వర్షిత్ రెడ్డికి, భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నరసింహా గౌడ్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

# హోళీ సందర్భంగా అల్లాహ్ రంగును స్వీకరించండి





కోదాడ (హుజూర్ నగర్), మేజర్ న్యూస్ : హోళీ సందర్భంగా ప్రతి ఒక్కరూ అల్లాహ్ (దేవుడి) రంగును స్వీకరించాలని ఇందూ జ్ఞాన వేదిక, ప్రబోధా సేవా సమితి కోదాడ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. హుజూర్ నగర్ మండలంలోని గోపాలపురం గ్రామంలో జకాత్ (దేవుడి సేవ) నిర్వహించారు. వారు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన శతాధిక గ్రంథాల్లో తెలిపిన జ్ఞానం ప్రకారం అల్లాహ్ రంగును స్వీకరించడం అంటే దేవుడి జ్ఞానాన్ని తెలుసుకోవాలనే అర్థం వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ కుల, మతాలకు అతీతంగా సృష్టి మొత్తానికి పెద్ద అయిన దేవుడి గురించి తెలిపే త్రైత సిద్ధాంత జ్ఞానాన్ని తెలుసుకోవడం ద్వారా అల్లాహ్ రంగును స్వీకరించినట్లవుతుందన్నారు.

**అల్లాహ్ అనగానే ఇస్లాం మత జ్ఞానం అని భావించొద్దు**

అల్లాహ్ అనే పదం వాడితే ఇస్లాం మత బోధ అని భావించవద్దన్నారు. ఒకే సృష్టి, ఒకే దేవుడు ఉన్నాడన్నారు. మనం మంచినీటిని తెలుగు భాషలో తాగునీరు అని పిలిస్తే, ఆంగ్ల భాషలో వాటర్ అని పిలిస్తే, హిందీ భాషలో పానీ అని పిలుస్తామన్నారు. అదే విధంగా హిందువులు అయితే పరమాత్మ (దేవుడు) అని పిలిస్తే, క్రైస్తవులు యహోవా (పరిశుద్ధాత్మ) అని పిలిస్తే, ఇస్లాం మతస్తులు అల్లాహ్ (దేవుడు) అని పిలుస్తారన్నారు. ఎవరు ఏ విధంగా పిలిచినా సృష్టికర్త అయిన దేవుడికే వర్తిస్తుందన్నారు. దేవుడికి నామ, రూప, క్రియలు లేవన్నారు. అంటే పైన చెప్పిన పేర్లను ఆయన స్థితిని, గొప్పతనాన్ని సూచించే పేర్లు తప్ప ఆయనకు పేరు, రూపం, పని లేదన్నారు.

**దేవుడిని కుల, మతాలకు పరిమితం చేయడం పెద్ద తప్పు**

మనకు తెలిసో తెలియకో దేవుడిని కుల, మతాలకు పరిమితం చేసి చూడడం పెద్ద తప్పు అన్నారు. మనం దేవుడిని కుల, మతాలకు పరిమితం చేసి చూస్తే దేవుడి జ్ఞానం (ధర్మం) అర్థం కాదన్నారు. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన మత మార్పిడి దైవ ద్రోహం మహా పాపం, మతాతీత దేవుడి మార్గం, గురువు తదితర గ్రంథాలు చదివి దేవుడి గురించి తెలుసుకోవాలని కోరారు.

**దేవుడికి విరుద్ధమైన పనుల వల్లనే అనర్థాలు**

మనమంతా సరైన దారిలో నడవకుండా దేవుడి పేరు చెప్పి ఆయన చెప్పిన జ్ఞానానికి (ధర్మానికి) విరుద్ధమైన పనులు చేస్తుండడం వలన అనేక అనర్థాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. శ్రీకృష్ణ పరమాత్మ ద్వారా భగవద్గీత జ్ఞానంలో విగ్రహారాదనతో పాటు యజ్ఞ, దాన, వేద, తపస్సులను ఖండించడం జరిగిందన్నారు. బైబిల్, ఖుర్ఆన్ గ్రంథాల ద్వారా మతం పేరుతో హింసతో పాటు మత మార్పిడిలను మత ప్రచారాన్ని ఖండించడం జరిగిందన్నారు.

**భగవద్గీత, బైబిల్, ఖుర్ఆన్ గ్రంథాల ప్రకారం ఆచరించాలి**

భగవద్గీత, బైబిల్, ఖుర్ఆన్ గ్రంథాల ప్రకారం మన ఆచరణలు ఉండాలి, ఇందుకు విరుద్ధంగా అనుబంధంగా వేదాలు, పురాణాలు, హదీసులు, ఆదికాండం, పాత నిబంధన తదితర పుస్తకాల ఆధారంగా విరుద్ధమైన ఆచరణలు చేస్తుండడం వలన దేవుడి గురించి అర్థం కాకుండా పోయిందన్నారు.



**జన్మల వైపుకు తీసుకెళ్లే ప్రకృతి ఆరాధనలు**

భగవద్గీత, బైబిల్ (4 సువార్తలు), ఖుర్ఆన్ గ్రంథాల ప్రకారం కాకుండా ఇతరత్రా ఆరాధానలన్నీ ప్రకృతి ఆరాధానల క్రిందకు వస్తాయన్నారు. వాటి వలన మరలా కర్మలు, జన్మలు తప్ప ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. దేహంలోనే దేవుడు (ఆత్మ,గా) ఉండి కర్మానుసారం దేహరథాన్ని నడిపిస్తూ జీవుడిని కష్ట, సుఖాలకు గురిచేస్తున్నాడన్నారు.

**సృష్టిలో ఉన్నవి రెండు రకాల యజ్ఞాలు మాత్రమే**

భగవద్గీతను బోధించిన గీతాచార్యుడు శ్రీకృష్ణ పరమాత్మ చెప్పిన జ్ఞానం ప్రకారం సృష్టిలో రెండు రకాల యజ్ఞాలు మాత్రమే ఉన్నాయన్నారు. శ్రీకృష్ణ భగవాన్ చెప్పిన భగవద్గీత జ్ఞానాన్ని శరీరంలోపల చూసుకుంటేనే ధర్మం అవుతుందని, శరీరం బయట చూస్తే అధర్మం అవుతుందన్నారు.

**ఉన్నది లేకుండా కాల్చివేయడమే యజ్ఞం**

శరీరం లోపల రెండు రకాల యజ్ఞాలు చేయాల్సి ఉంటుందన్నారు. శరీరంలో మనకు తెలియకుండానే ప్రతి రోజు ద్రవ్య (ఆహార) యజ్ఞం చేస్తున్నామన్నారు. నాలుగు రకాల ఆహార పదార్థాలను నోటి ద్వారా కడుపులో వేయడమే ద్రవ్య యజ్ఞం అన్నారు. జీర్ణాశయంలోకి చేరిన నాలుగు రకాల ఆహార పదార్థాలు కొన్ని గంటల్లో పూర్తిగా లేకుండా నాశనం అవుతున్నాయన్నారు. దీనిని ద్రవ్య యజ్ఞం అని పిలుస్తారన్నారు. మానవులమైన మనమంతా జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాల ద్వారా అహంతో సంబంధపడి మనకు తెలియకుండానే ఎంతో కర్మను సంపాదించుకుంటున్నామన్నారు. దేవుడి గురించిన శాస్త్రబద్ధమైన త్రైత సిద్ధాంత జ్ఞానాన్ని మనం తెలుసుకుంటూ ముందుకు సాగితే మన జ్ఞాన స్థాయి ప్రకారం మన తలలో జ్ఞానం అనే అగ్ని కణం ఏర్పడి కర్మలను కాల్చివేస్తుందన్నారు. ప్రపంచ జ్ఞానం వలన ఏర్పడిన కర్మ జ్ఞానాగ్ని కారణంగా కాలిపోయింది కాబట్టి దీనిని జ్ఞాన యజ్ఞం అని పిలుస్తారని వివరించారు.

**శరీరం బయట చేసే యజ్ఞాల వలన మళ్లీ కర్మలు, జన్మలే**

శరీరం బయట చేసే ఏ యజ్ఞం అయినా, ఏ హోమం అయినా వాటి వలన మళ్లీ కర్మలు, జన్మలే కలుగుతాయన్నారు. వేదపండితులు పలు రకాల శాంతుల పేరుతో, పలు కోర్కెలు నెరవేరుతాయని చెబుతూ బయట ఒక గుండాన్ని ఏర్పాటుచేసి అందులో నెయ్యి, గంధపు చెక్కలు, ఇతరత్రా మూలికలు, ఆకులను వేసి, మంత్రాలను చదువుతుంటారని, నెయ్యి వేసి స్వాహా (అయిపోయింది) అని సంస్కృత భాషలో చదువుతారని, శరీరం బయట చేసే హోమాలు, యజ్ఞాల వలన మళ్లీ కర్మలు, జన్మలే వస్తాయన్నారు. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన యజ్ఞాలు అనే గ్రంథాన్ని ప్రతి ఒక్కరూ తప్పక చదవాలని కోరారు.

**ఇంటింటికి తిరిగి త్రైత సిద్ధాంత గ్రంథాల ప్రచారం**

జకాత్ (దేవుడి సేవ)లో భాగంగా శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన భగవద్గీత, బైబిల్, ఖుర్ఆన్‌లతో పాటు 100 గ్రంథాలను ఇంటింటికి తిరిగిప రచారం చేశారు. శాస్త్రబద్ధమైన త్రైత సిద్ధాంత గ్రంథాల ద్వారా దేవుడి జ్ఞానం తెలుస్తుందన్నారు. ప్రచారంలో పోటు వెంకటేశ్వర్లు, వంగాల మహేష్, బుద్ధా శిరీష, ఉల్లి అరుణ, ముత్తవరపు శైలజ, చల్లా నర్సింహారావు పాల్గొన్నారు.

సూర్య



### బిజెపి మండల ప్రధాన కార్యదర్శి

# గవ్వల సిద్దేశ్వరని సన్మానించిన జర్నలిస్టుల ఫోరం



రాజపేట, మేజర్‌న్యూస్ ః గవ్వల సిద్దేశ్వర మండల బిజెపి ప్రదాన కార్యదర్శిగా నియమించిన సందర్భంగా జర్నలిస్టుల ఫోరం తరుపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు ఫోరం గౌరవ అధ్యక్షులు పెంట రమేష్, మండల అధ్యక్షులు ఉప్పల రమేష్ ఆద్వర్యంలో చేనేత శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్షకమములో ఫోరం ప్రదాన కార్యదర్శి గౌట్టిపాముల నర్సింహులు, కార్యదర్శి భూపతి శ్రీనివాస్, కోశాధికారి కనకుంట్ల శేఖర్, ఉపాధ్యుక్షులు తిప్పారం కనకయ్య, సంయుక్త కార్యదర్శి చిన్నం బాలరాజు,ప్రెస్ పోటో గ్రాఫర్ శ్రీనివాసులు పాల్గోన్నారు.

# ఘనంగా ధ్వజారోహణం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారము దేవాలయ చైర్మన్ అంకం వినోద్, ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ధ్వజారోహణం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీత శ్రీరాములు, రావుల మోహన్ రెడ్డి, దేవాలయ ధర్మకర్తలు మోటే మహేష్, చేరాల సుధీర్ కుమార్, వేశాల మురళి, కూరపాటి బాబు, సకినాల నాగయ్య, గుణిగంటి సుభాష్ గౌడ్, పెద్దల ముత్యాలు, సైదుగాని రాములు, బత్తుల బాలాజీ, పోనమోని కావ్య, వంగూరి బాలకృష్ణ, పాపని ముత్యాలు, కుసుమ వెంకటేశం, గోశిక శివకుమార్, జినుకల కుమార్, శ్రీను, చెరుకు శ్రీకాంత్ గౌడ్, జినుకల శ్రీకాంత్, బోడ సత్యనారాయణ, కర్నాటి గణేష్, చేరాల శ్రీకాంత్, కోట మహేందర్ రెడ్డి, చేరాల మహేందర్, దేవాలయ అర్చకులు గిరిదిరాచార్యులు భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా మేకల చౌక్కారెడ్డి

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులుగా మేకల చౌక్కారెడ్డిని నియామకం చేశారు. ఆదివారము తన నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి,  మరియు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్కా కృష్ణలకు ప్రత్యేక తెలిపారు కృతజ్ఞతలు తెలిపారు.



# అభివృద్ధిని చూసి పార్టీలో చేరిక



చిలుకూర్ మేజర్ న్యూస్ః కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి పనులు చూసి స్వచ్ఛందంగా వివిధ పార్టీల వారు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని రామాపురం గ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు నల్లబోతు సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అలగడప వీరయ్యకు కండువగప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయబారపు వెంకటేశ్వరుల, మండల ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ హస్నా, మండల యూత్ అధ్యక్షులు భాస్కర్ విజయ్, మాజీ సర్పంచ్ మీసాల గంగా లింగయ్య, మాజీ ఎస్ఎంసి చైర్మన్ నిదానపు సోమయ్య, షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్ల్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ




నేరేడుచర్ల మేజర్‌న్యూస్ ః నేరేడుచర్ల లయన్ల్ క్లబ్ మున్సిపాలిటీ కేంద్రంలోని జాన్‌పహాడ్ రోడ్డు నందు మిషన్ వృత్తిగా కొనసాగిస్తున్న పేదవాడైన ఎస్సే బషీర్ ప్రధాన వీధిలో వేసవికాలంలో ఎండకు పనిచేస్తున్న పరిస్థితిని గమనించి లయన్ల్ క్లబ్ ద్వారా గొడుగును పంపిణీ చేశారు. లయన్ల్‌క్లబ్ ద్వారా ఇప్పటికీ 12 గొడుగులను నేరేడుచర్ల గరిడేపల్లి మండల కేంద్రాలలో పేదలకు 20 వేల రూపాయలతో వెచ్చించిన గొడుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ద్వారా పేదలకు గొడుగులను పంపిణీ చేయడం వారిని ఎండల బారి నుండి రక్షణ కొరకు క్లబ్ చేయూతనిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్‌జోన్ చైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, డిస్టిక్ చైర్‌పర్సన్ బట్టు మధు, క్లబ్ పూర్వ అధ్యక్షులు సుంకర క్రాంతి కుమార్‌చ కందిబండ శ్రీనివాస్ రావు క్లబ్ సభ్యులు వల్లూరు శ్రీనివాస్ రావు మూలగుండ్ల వెంకట్‌రెడ్డి కర్రి సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

# భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎంపీపీ



మేళ్లచెరువు మండల రామాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడు రంగిశెట్టి కోటయ్య నిన్న హఠాన్మరణం చెందారు. వారి మన మధ్య లేకపోవడం బాధాకరం ఈ రోజు వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరచిన అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్న మేళ్లచెరువు ఎంపిపి కొట్టే పద్మ సైదేశ్వర రావు, మండల పార్టీ నాయకులు రంగిశెట్టి సైదయ్య పాల్గోన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు శ్రీరామరక్ష

### బూర నర్సయ్య గౌడ్



శాలిగౌరారం మేజర్ న్యూస్ః ప్రధాని మోదీ బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు ప్రజలకు శ్రీరామరక్షగా వర్ధిల్లుతున్నాయని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. ఆదివారం బూర నర్సయ్య గౌడ్ తన విజయాన్ని కాంక్షిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. మోదీ 10 ఏళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు, ప్రాంతాలకు ఎంతో న్యాయం జరిగిందన్నారు. రేపటి ఎన్నికల్లో తనను అత్యధిక  మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జ్ కడియం రామచంద్రయ్య, శాలిగౌరారం మండల బిజెపి అధ్యక్షులు జమ్ము రమేష్, నాయకులు ఎస్‌కె సయ్యద్, చాడ శ్యాం సుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### చావా ఫౌండేషన్ ఆద్వర్యంలో

# ప్రజలకు ఉచితంగా మందుల పంపిణి





తుర్కపల్లి, మేజర్‌న్యూస్ః శ్రీ ఆర్కే హస్పిటల్, చావా ఫౌండేషన్ ఆద్వర్యంలో "పల్లెపల్లెకి ఉచిత వైద్యం"పేరుతో గత కొన్ని సంవత్సరాలుగా యాదాద్రిభువనగిరి జిల్లా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఈ పల్లెపల్లెకి ఉచిత వైద్యం 106వ సందర్భంగా తుర్కపల్లి మండలంనకు సంబందించిన రుస్తాపూర్ గ్రామములో నిర్వహించారు. ముందుగా డా॥ రాజ్ కుమార్ వచ్చిన రోగులకు బిపి,థైరాయిడ్, సుగర్ వంటి ధీర్ఘకాలిక రోగాలకు సంబందించిన వాటిపై అవగాహన కల్పించారు. అవి రాకుండ ప్రజలు ఎలా జీవించాలో,మరి అట్టి రోగాలు వచ్చిన తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.అనంతరం రోగులను పరీక్షించి,వారి కావలసిన మందులను ఉచితంగా పంపిణి చేసారు.ఈ వైద్య శిబిరంలో డా॥రాజ్ కుమార్, డా॥చావా అశ్లేష,ఆసుపత్రి సిబ్బంది,ఈ వైద్య శిబిరంలో గ్రామానికి చెందిన 150 మంది ప్రజలను పరిక్షించినారు.